1
నవతెలంగాణ
మెదక్
సోమవారం | 01 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

మల్లన్నను దర్శించుకున్న సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు అనంతరం ఆయనకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

గజ్వేల్ అభివద్ధిపై చర్చించా..

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గ అభివద్ధిపై చర్చించామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖతో నర్సారెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ మంత్రితో గజ్వేల్ నియోజకవర్గంలో పెండింగ్ అభివద్ధి పనులు, ఇతర సమస్యలపై చర్చించినట్టు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో అభివద్ధి పనులు శరవేగంగా చేసేందుకు తన వంతు కషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో సాగు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తుందని ఆయన అన్నారు.

నవోదయకు రెడ్యానాయక్ తండా విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-మద్దూరు



జవహర్ నవోదయ విద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి నిర్వహించి. ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో దూల్మిట్ట మండలంలోని రెడ్యా నాయక్ తండాకు చెందిన. ధారావత్ విజయ-నరసింహులు దంపతుల కూతురు ధారావత్ సింధుశ్రీ, ఎంపికైనట్లు ఆదివారం గ్రామస్తులు తెలిపారు. సింధుశ్రీ నవోదయ కు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు. ధారావత్ నర్సింలు ముగ్గురు పిల్లలు నవోదయకు ఎంపిక కావడం విశేషం. 2019లో పెద్ద కుమారుడు ధారావత్ నిఖిల్ నాయక్, 2021లో చిన్న కుమారుడు ధారావత్ మిథున్ నాయక్, ప్రస్తుతం కూతురు సింధుశ్రీ నవోదయ పరీక్ష రాసి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆస్తి పన్ను చెల్లించిన పీఎంఆర్ గార్డెన్ యజమాని



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ పరిధిలో ఉన్న పీఎంఆర్ గార్డెన్ యొక్క ఆస్తి పన్ను బకాయి చెల్లించక పోవడంతో ఇటీవల మున్సిపల్ కమిషనర్ ఆ గార్డెన్ గేటుకు తాళం వేయగా ఆదివారం పీఎంఆర్ గార్డెన్ యజమాని బకాయి ఉన్న రూ. 3 లక్షల 61 వేలను చెల్లించడంతో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య రసీదును అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ వారి వారి ఆస్తి పన్నులు ఇంట్రెస్ట్ పై 90% రాయితీ నేటితో ముగిసిందని, 2022- 23 సంవత్సరములో రూ. 84 లక్షలు ఆస్తి పన్నులు వసూలు కాగా , 2023-24 సంవత్సరము లో రూ. 1కోటి 60 లక్షల పన్ను వసూలు చేయడం జరిగిందని తెలిపారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రీకర్ అర్హత..



నవతెలంగాణ-బెజ్జంకి

ఇటీవల నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షల్లో మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామానికి చెందిన దస్నం శ్రీకర్ అర్హత సాధించాడు.మండల కేంద్రంలోని గీతాశ్రమ పాఠశాలలో 5వ తరగతి వరకు విద్యనభ్యసించిన శ్రీకర్ నవోదయ విద్యాలయంలో విద్యనభ్యసించడానికి అర్హత సాధించడం పట్ల మాజీ సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి,ఎంపీటీసీ కొమిరే మల్లేశం,పలువురు గ్రామస్తులు,గీతాశ్రమ పాఠశాల సిబ్బంది అభినందించారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-గజ్వేల్



దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఉమామహేశ్వర దేవాలయ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులకు అందరు సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. భక్తులు ఈనెల రథోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని వీరాపూర్, ముత్తన్నపేట గ్రామాల్లో విశ్వ బ్రహ్మణ, మున్నూరుకాపు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవత పోచమ్మ ఆలయం వద్ద ప్రజలు అయురారోగ్యాలతో జీవనం సాగిస్తూ, రైతులు సాగుచేసిన పంటలతో ఆశించిన దిగుబడులను సాధించి ఆర్థిక పురోగతి సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అయా సంఘాల నాయకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కొండపాక మండల జర్నలిస్టు అసోసియేషన్ ఏర్పాటు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండల జర్నలిస్టు అసోసియేషన్ కార్యవర్గం ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా మర్పడగ జగన్మోహన్ రెడ్డి,అధ్యక్షుడిగా నిమ్మ నర్సిహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జంబీరపు సంజీవ్, ఉపాధ్యక్షుడిగా సురేష్, కోశాధికారిగా సత్యం కార్యవర్గ సభ్యులుగా కనకారెడ్డి , రమేష్ భాస్కర్, రామ్ రెడ్డి, స్వామిలతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు

ఈస్టర్ పండుగ సందర్భంగా దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవ రణలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్, బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల అన్నమ్మ దంపతుల చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. దుస్తులను అందుకున్న వారు అన్నమ్మ,నవజీవన్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-పుల్కల్



ఉమ్మడి మండల పరిధిలోని చక్రియాల గ్రామానికి చెందిన మద్దికుంట భాగయ్య శనివారం ఉదయం నుంచి కనిపించుకుండా పోయాడు. దాంతో అతని కుమారుడు రాములు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. భాగయ్య ఆచూకి తెలిస్తే పుల్కల్ పోలీస్ స్టేషన్‌కు గానీ, 8712656754 నెంబర్ కు గానీ సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే జరిమానా తప్పదు



నవతెలంగాణ-పుల్కల్

వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చట్ట పరమైన చర్యలతోపాటు జరిమానా తప్పదని పుల్కల్ ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు, వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టు కోవాలన్నారు. ఆదివారం సాయంత్రం పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా 30 మంది ద్విచక్రవాహనదారులకు, అలాగే సీటు బెల్టు పెట్టుకొని కారు యజమానులు సుమారు 25 మందికి చలాన్‌లు విధించినట్టు ఎస్ఐ తెలిపారు. వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలన్నారు. లేనియెడల వారు ఎంతటి వారైనా తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేటి నుంచే ధాన్యం కొనుగోలు షురూ

- జిల్లావ్యాప్తంగా ప్రారంభం కానున్న 418 కొనుగోలు కేంద్రాలు
- 3.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యంతో కొనుగోలు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లావ్యాప్తంగా రైతులు పండించిన యాసంగి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి రాష్ట్రమంతటా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించడంతో జిల్లా అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. హుస్నాబాద్, పోతారం (ఎస్) , అక్క న్నపేట మండలంలోని జనగామ గ్రామాల్లో మూడు కొను గోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుండి ప్రతి మండలంలో ప్రస్తుతం ఒకటైన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, అవసరానికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ, జిల్లాలో 418 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈమధ్యనే రాష్ట్ర ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోలు కేంద్రాల



వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు.

3.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం..

రైతులు పండించిన పంటలో ఈసారి 3.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టెంట్ సౌకర్యం, త్రాగునీరు తదితర సౌకర్యాలు ఉండాలని, ధాన్యం కొనుగోళ్లకు కావలసిన గన్నీ బ్యాగులు, ప్యాడీ క్లీనర్స్, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, తదితర ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా చేపట్టి మిల్లులకు ప్రణాళికాబద్ధంగా ధాన్యం చేరవేసేలా రవాణా వ్యవస్థ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏ గ్రేడు ధాన్యానికి 2203/- బి గ్రేడ్ ధాన్యానికి 2183/- మద్దతు ధరను ప్రకటించింది. తేమ శాతం 17 లోపు ఉండే విధంగా, పొల్లు, తాలు, మట్టి పెళ్లల్లు లేకుండా రైతులు చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపించడానికి రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

దళారులకు అమ్మి మోసపోకండి..

రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యన్ని అమ్ముకోవాలని, దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. తేమ శాతం 17 లోపు ఉండే విధంగా చూడాలి, మట్టి పెలల్లు, తాలు, రాళ్ల లేకుండా చూడాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరను పొందాలి. కొనుగోలు కేంద్రంలో వద్ద రైతుల కోసం మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నాం.

- తనూజా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి



సెలవు రోజు.. అక్రమ మట్టి దందా

- ఆదివారం యథేచ్ఛగా మట్టి రవాణ..
- కన్నెత్తి చూడని అధికారులు

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వ సెలవు రోజుల్లో అక్రమ మట్టి దందా మండలంలో ఆగడం లేదు.ఎలాంటి అనమతుల్లేకుండా కేవలం అధికారుల మాముళ్లలోనే సాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఆదివారం ప్రభుత్వ సెలవు రోజున సైతం మండల కేంద్రంలో యథేచ్ఛగా మట్టి రవాణ సాగడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు అక్రమంగా సాగిస్తున్న మట్టి రవాణ వైపు కన్నెత్తి చూడకపోవడంతోనే మాఫీయాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే మామూళ్ల మత్తులోనే విధులు నిర్వర్తిస్తున్నారని జిల్లాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి అక్రమ మట్టి రవాణను నిలువరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి మాజీ సర్పంచ్ పుండరీకం గుండెపోటుతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. వట్‌పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా 2006 నుంచి 2011 వరకు కొనసాగారు. అప్పటి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా మరో రెండేళ్ల పదవి కాలాన్ని పొడగించడంతో.. 2013 వరకు పదవిలో కొనసాగారు. అందరితో మృదువుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధికి చిరునామాగా నిలిచారు. కాగా ఆదివారం మధ్యాహ్నం అస్వస్థతకు గురికాగా.. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. వట్‌పల్లిలోని వెంకట కాజా శిష్యునిగా ఉపదేశం తీసుకోవడంతో ట్రస్టు నిర్వాహకుల అధ్యక్షత తరహాలో సోమవారం అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతి వార్త తెల్వడంతో.. పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరు..?

ఉత్కంఠలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

-ఎంపీ అభ్యర్థిని తేల్చని అధిష్టానం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం తో హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు పలు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉత్కంఠకు గురవుతున్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి మిగతా పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసుకుని ప్రచారం కూడా ప్రారంభించారు. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోవడం పై కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి సరైన అభ్యర్థి దొరకకపోవడమే ఇందుకు కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కరీంనగర్ పార్లమెంటు పరి





ధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి ఒక్క అభ్యర్థి కూడా ఎంపీ అభ్యర్థిగా అర్హుడు లేకపోవడం విశేషం. గతంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డితో పాటు కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే అయినా వెలిచాల రాజేందర్రావుకు టికెట్ వస్తుందని ప్రచారం జరిగింది. అయినప్పటికీ అధిష్టానం వీరిద్దరి పేర్లను ఖరారు చేయకపోవడం గమనార్హం. బిజెపి నుండి బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ నుండి వినోద్ కుమార్ ను ఆ పార్టీల నాయకత్వం ఖరారు చేసింది. కాంగ్రెస్ నుండి ఇప్పటికీ ఎంపీ అభ్యర్థిని ప్రకటించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు అసహనానికి గురవుతున్నారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి ఎంపీ టికెట్ వస్తుందని హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు ఎదురుచూస్తున్నారు. కానీ అది సాధ్యం అయ్యే పరిస్థితి కనబడలేదని భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రవీణ్ రెడ్డి పోటీకి వెనుకడుగు వేస్తున్నాడా లేదా జంకు తున్నాడా పార్టీ అధిష్టానం ఒప్పుకోవడం లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి వెంటనే అభ్యర్థిని ప్రకటిస్తే తప్ప ఇక్కడ గెలుపు అంచనాలు తెలని పరిస్థితి నెలకొంది.

కార్యకర్తలకు సమాచారం లేకుండానే సమావేశం నిర్వహిస్తారా?

గజ్వేల్ నేతలపై సీనియర్ల మండిపాటు

నవతెలంగాణ-గజ్వేల్

బీఆర్ఎస్ రోజు రోజుకు పతనమవుతున్నా గజ్వేల్ నియోజకవర్గం నాయకులకు ఇంకా బుద్ధి రావడం లేదని.. కార్యకర్తలకు సమాచారం లేకుండానే సమావేశం నిర్వహిస్తున్నారని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మండి పడుతున్నారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృతంలో మేడ్చల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంపై నియోజకవర్గంలోని సమాచారం లేని కార్యకర్తలు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత పదేండ్లుగా పార్టీ కార్యకర్తలను, సీనియర్లను పట్టించుకోని నాయకులను మాజీ మంత్రి హరీష్ రావు ప్రోత్సహిస్తున్నారని సీనియర్లు మండిపడుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధించడంలో తమ పాత్ర అవసరం లేదని అనుకుంటున్నట్లు తెలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు స్థానిక కార్యకర్తలకు, నాయకులకు సమాచారం ఇవ్వడం లేదని సీనియర్లు మండిపడుతున్నారు. నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు వస్తే కీలక చర్చలు బయటకు వస్తాయని భావిస్తున్నట్లు కనిపిస్తుందని వారు వాపోయారు. పార్లమెంటు ఎన్నికల్లో తమ పాత్ర లేనిది వెంకట్రాంరెడ్డి



గెలుస్తారా అని మాజీ మంత్రి హరీష్ రావు భావిస్తున్నారా అని వారు ప్రశ్నించారు. తాము పార్టీ సమన్వయ కమిటీ సభ్యులం కామా అని వారు ప్రశ్నించారు. కార్యకర్తలకు ఫోన్ చేసిన వంటేరు ప్రతాపరెడ్డి, మాదాజ్ శ్రీనివాస్ వారి అనుచరులకు మాత్రమే ఫోన్లు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదో చెప్పాలని వారు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కాంగ్రెస్ అన్ని మండలాల్లో కార్యకర్తల నాయకులను చేర్చుకుంటున్న సీనియర్లకు మాత్రం ఇంకా కదిలికలు రాకపోవడం సిగ్గుచేటని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండి కూడా ఇప్పటివరకు నియోజకవర్గానికి రాకపోవడం పార్లమెంటు ఎన్నికల్లో ఎలా పనిచేస్తామని కార్యకర్తలు నాయకులు ప్రశ్నిస్తున్నారు. 2023 ఎన్నికల ముందు ప్రతి నెలకు గజ్వేల్ నియోజకవర్గం వస్తా అని హామీ ఇచ్చి ఎన్నికలు ముగిసి మూడు నెలలు అవుతున్న కనీసం గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు ముఖం చూపించడం లేదని సీనియర్లు మండిపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న వాస్తవ పరిస్థితిని పార్టీ నేతలు చెప్పడం లేదని తప్పుదారి పట్టిస్తున్నారని అందుకే గజ్వేల్‌లో పార్టీ డీలా పడుతుందని పార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు. పార్టీలో కొందరు నాయకులు ఒంటెద్దు పోకడలకు పోతున్నారని వారు చెప్పారు. పార్టీ మరింత దిగజారుతుందని, దీనికి కారణం గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న ముఖ్యమైన నాయకుల తీరును బట్టి ఈ పరిస్థితికి వస్తుందన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ కాంగ్రెస్ చేజిక్కించుకుందని దీనికి బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య విభేదాలే కారణమని తూప్రాన్ మున్సిపాల్టీలోని నాయకులు కార్యకర్తలు అంటున్నారు. కొండపాక మండలం ప్రజా పరిషత్‌ను కాంగ్రెస్ కైవసం చేసుకుందని ఇది కూడా నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల మూలంగానే జరిగిందని స్థానిక నాయకులు కార్యకర్తలు మండిపడుతున్నారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్ల పార్టీ దిగజారి పోతుందని వాపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీలో మార్పు ఇంకా రావటం లేదని సీనియర్లపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి హరీష్ రావు ప్రతి కార్యకర్తను, సీనియర్లను పట్టించుకునేలా చూడాలని వారు కోరుతున్నారు.



ఆ రెండు సూట్ కేసులు ఒకటే..

మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు

నవతెలంగాణ-గజ్వేల్

బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వెంకట్రాంరెడ్డి, నీల మధు సూట్ కేసుల మనుషులని ఇరువురు ఒకటేనని మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్కు, బి ఆర్ ఎస్ పార్టీ లకు అభ్యర్థులు దొరకపోవడంతో అన్ని పార్టీలు తిరిగిన కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మదుకు టికెట్ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బిజెపి దేశంలో 400 స్థానాలు గెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, గురువారెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్ రావు, సాయిబాబా, ఉప్పల మధు, టేకులపల్లి రాంరెడ్డి, మహేష్, సురేష్, అశోక్ గౌడ్, వెంకటరమణ, మనోహర్ యాదవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



జిన్నారంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో ఆదివారం జిన్నారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మూడు దశాబ్దాల తదనంతరం ఒకచోట కలిసిన సందర్భంలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు అధ్యాపక బృందం ఆనందంగా ఉత్సాహంగా కార్యక్రమాలను చేపట్టారు. జిన్నా రంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శర్మ, కిష్టరెడ్డి, అనంత రెడ్డిసార్, వహజుద్దీన్, నాగభూషణంలను సాదరంగా ఆహ్వానించి శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థుల అభివృద్ధి వారు ఎదుగుదల ప్రస్తుత స్థితిగతులను ఉదహరిస్తూ అనుభవాలను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో పంచుకుంటూ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వినోద్, అర్జున్, సంజీవ, శేఖర్,రాంచందర్ శంకర్ బృందం నేతృత్వం లో దాదాపు 80మంది విద్యార్థులు బృందం పాల్గొన్నారు.

జన సంద్రమైన కొమురెల్లి జాతర

- 11వ వారానికి భారీగా భక్తులు
- పట్నాలు వేసి బోనాల నివేదన
- స్వామి దర్శనానికి 5 గంటల సమయం

నవతెలంగాణ-కొమురవెల్లి

కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల కొమురెల్లి మల్లన్న మమ్మేలు మల్లన్న అంటూ ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. 11 వ వారం సందర్భంగా సుమారు 30 వేల మంది దర్శించుకున్నట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ పరిసరాలన్నీ జనసంద్రంతో నిండి కళకళలాడాయి వేకువజాము నుంచే పోటెత్తిన భక్తులు మొదట తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో స్నానాలు చేసి భక్తులు ఆ దేవదేవునికి బోనం నివేదించి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు కానుకలను హుండీలను సమర్పించగా . కోరుకున్న భక్తులు గంగరేగు చెట్టుకు ముడుపులు కట్టారు. భక్తులు బస చేసిన ప్రాంతాల్లో, గంగరేగు చెట్టు వద్ద, ఆలయ ముఖ మండపంలో పట్నాలు వేసి, చీర సారెలు



ఒడిబియ్యం సమర్పించేందుకు శీఘ్ర, అతి శీఘ్ర, ధర్మ దర్శనాల ద్వారా వెళ్లి స్వామిని దర్శించారు. స్వామి వారి దర్శనానికి సుమారు 5 గంటల సమయం పట్టింది. అనంతరం విజయచల గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి బెల్లం పాయసం, కల్లుసాక పోసి బోనాలు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు.

మల్లన్నకు భక్తుల కానుకలు..

మల్లన్న ఆలయానికి భక్తుల నుండి కానుకలు వచ్చాయి మద్దూరు జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జెడ్ పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి 1.04 కిలోల వెండి బిందెను మల్లన్న ఆలయానికి ఇచ్చారు. ఆలయ నిత్య అన్నదాన సత్రానికి శాశ్వత సభ్యత్వం కింద భీమండి జిల్లా మహారాష్ట్రకు చెందిన గడ్డం దేవయ్య లక్ష్మీ దంపతులు రూ 50,116లు ఆలయ అధికారులకు అందించారు. పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఆలయ ఈవో బాలాజీ శర్మ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఏఈఓ బుద్ది శ్రీనివాస్, ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించగా చేర్యాల సిఐఎల్ శ్రీను కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు భారీ బందోబస్తు నిర్వహించారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కౌన్సిలర్ చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధి 17వ వార్డులోని ఇస్లామిక్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు హాజరయ్యారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనారిటీ నాయకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఉపవాస దీక్షలో ఉన్న వారికి పండ్లతో దీక్షలను విరమింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమత బేధాలకు అతీతంగా రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పండగ శుభాకాంక్షలు ముందస్తుగా తెలియజేశారు. మైనారిటీ నాయకులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అర్శత్, ముబీన్, ఆరిఫ్, ముజీబ్, అత్తర్, అబ్బాస్, అగ్బర్,



జబ్బార్, మోమిన్, బాబా, నసీర్, మాబుద్, ఖాన్సబ్, మాజీద్, అడ్డు, అజర్ , కాంగ్రెస్ నాయకులు డాకూరి రఘు, అరుణ్ తేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు రాక విశ్రాంత ఉద్యోగులకు ఇబ్బందులు

నవతెలంగాణ-సిద్దిపేట

గత నాలుగు సంవత్సరాలుగా అనేక రకాల బకాయిలు రాక విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్నిరకాల బకాయిలను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సంగం జిల్లా అధ్యకుడు అమ్మన చంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, ఆర్థిక భారం పెరిగిందన్నారు. నాల్గు విడుతల కరువుభత్య బకాయిలను విడుదల చేయాలని, అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్యం అందించాలని, పెన్షనర్ల హెల్త్ ట్రస్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కుబేర్ తో సంబందం లేకుండా అన్నిరకాల బకాయిలను నగదు రూపంలో చెల్లించే ఏర్పాట్లు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజి రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాలయ్య, నంగునూర్ మండల శాఖ అధ్యక్షుడు ఏ .భూంరెడ్డి, సిద్దిపేట మండల కార్యదర్శి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



ప్రతానం కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీబీ ప్రధాన కార్యదర్శి



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామానికి చెందిన ఆప్పులకు నర్సింగ్ రావు కూతురి వివాహ ప్రతానం కార్యక్ర మం ఆదివారం జరిగింది. ఈ కార్యక్ర మానికి నారాయణఖేడ్ ఎమ్మె ల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోద రుడు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వ దించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పిరప్ప, ఎంపీటీసీ రాంచేందర్, మాజీ వైస్ ఎంపీపీ జలీల్ సాబ్, కిషోర్ పాటిల్, సుభాష్ పటేల్, మాజీ సర్పంచ్ విఠల్ రావ్ పాటిల్, మాజీ సర్పంచ్ సంగ్రామ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



నవతెలంగాణ-సంగారెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ఈనెల 30 వరకు నెలరోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతి నిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహిం చొద్దని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూ డదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 150 బీఆర్ఎస్ నాయకులు ఆది వారం బీజేపీ మండ లాధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి బి.బి పాటిల్ సాద రంగా ఆహ్వానించారు. అనంతరం బుదేరా చౌరస్తాలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తన గెలుపునకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2న జిన్నారం ఎంపీపీ అవిశ్వాస సమావేశం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం ఎంపీపీ అవిశ్వాస సమావేశాన్ని ఏప్రిల్ 2న అధికారులు నిర్వహించనున్నారు. ఈ మేరకు అవిశ్వాస సవ ావేశానికి సంబంధించిన నోటీసులను జిన్నాల మండల పరి షత్ పరిధి ఎంపీటీసీలకు అధికార యంత్రాంగం పం పిణీ చేసింది. ఏప్రిల్ 2 ఉదయం 11 గంటలకు అవిశ్వాస ప్రక్రి యకు సంబంధించిన సమావేశాన్ని ఆర్డీవో సమక్షంలో చేప ట్టనున్నట్లు జిన్నా రం మండల పరిషత్ యంత్రాంగం తెలి పారు. గత ఫిబ్రవరి 2న అప్పట్లో బీఆర్ ఎస్కు సం బంధిం చిన పలువురు ఎంపీటీసీలు జిన్నారం వెంకటేశం గౌడ్, ఎలి మల స్వాతి, బత్తుల సంతోషి, ఆకుల భార్గవ్, గంగు రమేష్ లు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసానికి సం బంధించి జిల్లా అధికార యంత్రాంగానికి ఫిర్యాదులు చేశా రు. అవిశ్వాసానికి అధికారులు తేదీలు(ఫిబ్రవరి 26) ప్రకటించ డం జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ కోర్టున ు ఆశ్ర యించడం అంతలోనే కోర్టు స్టే రావడం అవిశ్వాస ప్రక్రియ ఆగిపోవడం తెలిసిందే. తాజాగా అవిశ్వాస ప్రక్రియ కు సం బంధించి ఎంపీటీసీలకు అధికారులు నోటీసులు పంపిణీ చేయడం.. అవిశ్వాస తేదీలు ఖరారు కావడంతో జిన్నారం మండలంలో ఇటు కాంగ్రెస్, అటు గులాబీ దళంపక్షాల మధ్య రసవత్తరమైన రాజకీయానికి తెర లేచింది.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తొంట ఆశీర్వాదం



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్గా తొంట ఆశీర్వాదం, జనరల్ సెక్రటరీగా మ ఎక్కు రేగినోల్డ్లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదివారం పటాన్చెరు నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఎన్నికైన ఎస్సీ సెల్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులను ఘనంగా సన్మాని ంచి అనంతరం నియామక పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

అంబేద్కర్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కొండాపూర్

అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కమిటీ ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామం మద్దిలే కుతుబ్షాయిపేట్ అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీని మండల అధ్యక్షులు మోహన్ రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షులుగా నీరడి సురేష్, ఉపాధ్యక్షులు నీరడి ప్రేమ్ కుమార్, నీరడి నాగేష్, ప్రధాన కార్యదర్శి నీరడి ప్రశాంత్, కార్యదర్శులు నీరడి రాజు, పాండు, కోశాధికారి నీరడి రాజు, డెంటల్ ఆర్గనైజర్ నీరడి అనిల్, శీను, సోషల్ మీడియా నీరడి అశోక్, స్పోర్ట్స్ నిరడి మేషక్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మోహన్ రాజు మాట్లాడుతూ.. గ్రామ కమిటీలను బలోపేతం చేస్తూ అంబేద్కర్ ఆశయ దిశగా, లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యుజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుప్తనిధుల కోసం త్రవ్వకాలు జరిపిన వ్యక్తులపై కేసు



నవతెలంగాణ-రాయపోల్

గుప్త నిధుల కోసం త్రవ్వకాలు జరిపిన వ్యక్తులను అదుపులోకి తీసు కొని కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున ్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలి పారు. ఆదివారం రాయపోల్ మండ లం రాంసాగర్ గ్రామ శివారులోని పెద్ద గుట్ట సమీపంలో అడవిలో గుప్త నిధులకోసం త్రవ్వకాలు జరిపిన ఆరుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంసాగర్ గ్రామ శివారులోని పెద్ద గుట్ట సమీపంలో అడవిలో గుప్త నిధులకోసం త్రవ్వకాలు జరుపుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అక్కడకు వెళ్లి తవ్వకాలను నిలిపివేయడం జరిగిందన్నారు. త్రవ్వకాలు జరుపుతున్న వారు రాంసాగర్ గ్రామానికి చెందిన ఎరుకల కిష్టయ్య, ఎరుకల రామచంద్రం, గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లికి చెందిన సుంచు పోచయ్య, వస్కుల మహంకాళి, స్వామి మరియు గజ్వేల్ లో నివాసం ఉండే నరేందర్ అనే వ్యక్తులను అదుపులోకి తీసు కొని కేస్ నమోదు చేయడం జరిగిందన్నారు. నరేందర్ గజ్వేల్ లో బట్టల వ్యాపా రం చేస్తున్నాడు. అదే క్రమంలో అతనికి పోచయ్య, కిష్టయ్యలతో పరిచయం ఏర్పడింది. కిష్టయ్యకు అడవిలో వేటకు వెళ్లే అలవాటు ఉంది. తాను వేటకు వెళ్ళి నప్పుడు పెద్దగుట్ట సమీపంలో ఒకచోట రాళ్లు ఒక క్రమపద్ధతిలో పేర్చి ఉండడం గమనించి, ఇక్కడ త్రవ్వితే ఏదైనా దొరికే అవకాశం ఉందని భావించి, అదే విషయం పోచయ్య, నరేందర్ లకి చెప్పగా వారు ముగ్గురు రామచంద్రం, స్వామి, మహంకాళిలను తమతో కలుపుకొని, ఆ రాళ్లు ఉన్న ప్రదేశానికి వెళ్లి గత కొద్దిరో జులుగా త్రవ్వకాలు జరుపుతుండగా గమనించిన గ్రామస్థులు వెంటనే రాయపోల్ పోలీస్ లకు సమాచారం అందించడంతో, ఆ సమాచారం మేరకు పోలీసులు కేస్ నమోదు చేసి, గుప్త నిధుల కోసం త్రవ్వకాలు జరిపిన ఆరుగురు వ్యక్తులను అదు పులోకి తీసుకొని విచారించడం జరుగుతుందన్నారు. గుప్తనిధుల పేరిట ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న దుర్గా ప్రసాద్ స్వామీజీ



నవతెలంగాణ-తొగుట

మండల కేంద్రంలో శ్రీ సీతారా మాంజనేయ స్వామి దేవాలయం ఆదివారం పంచదశ 15వ వార్షికోత ్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గా ప్రసాద్ స్వామీజీ పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అంతకుముందు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అఖిల భారత హను మాన్ దీక్ష పీఠా ధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గా ప్రసాద్ స్వామీజీ ఆశీర్వా దం తీసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు. సీతారామంజనేయ వార్షికోత్సవం లో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి గడీల కృష్ణమూర్తి(62) అనారోగ్యంతో ఇటి వల మృతి చెందాడు. మృతుని కుటు ంబ ాన్ని, బాధిత కుటుంబ సభ్యులను మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి పరామ ర్శించి రూ.5వేల అర్థికసాయం అందజే శారు.వారి వెంట మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి,మాజీ రైతు బంధు సమితి గ్రామాధ్యక్షులు జాలని బాలనర్సయ్య,మాజీ అత్మకమిటి డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, నాయకులు జయయరాం, గాలేష్,అశోక్, గంగాధర్, తదితరులున్నారు.

అమ్మా నేనూ మీ బిడ్డనే..

నన్ను ఆశీర్వదించండి

రామ లక్ష్మణులలా కలిసి ముందుకు పోతాం

కాట శ్రీనివాస్ గౌడ్ మాతృమూర్తి ఆశీస్సులు తీసుకున్న నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్చెరు

'అమ్మ నేను మీ బిడ్డనే.. నన్ను ఆశీర్వదించండి.. మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నా. నాకు మద్దతు ఇవ్వండి' అంటూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాతృమూర్తి కాట భారతమ్మకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుక ున్నారు. అశోక్నగర్లోని కాట శ్రీనివాస్ గౌడ్ నివాసానికి నీలం మధు ఆదివారం వెళ్లగా కాట అందుబాటులో లేకపో వడంతో.. ఆయన తల్లి భారతమ్మను కలిశారు.ఈ సంద ర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం తనకు టిక్కెట్ కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీ లాంటి మహానేత ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటులో ఈ ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా గాంధీకి బహుమానంగా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ రామ లక్ష్మణుల వలె కలిసి ముందుకు సాగుతామన్నారు. తనను సైతం వారి ఇంట్లో బిడ్డగా భావించి ఈ ఎన్నికల్లో తనకు పూర్తి మద్దతు ఇచ్చి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ ఎంపీగా నీలం మధు విజ యం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి, కార్యదర్శి సామయ్య, మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, అమీన్పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ప్రయివేటు స్కూల్స్, కాలేజీ బస్సు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా కోసం కృషి చేస్తా
- మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ అపర్ణ శివరాజ్ పాటిల్
- యూనియన్ గుర్తింపు కార్డులు పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో ప్రయివేటు స్కూల్స్, కాలేజ్ బస్ డ్రైవర్స్ హెల్పర్స్ యొక్క సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అన్నారు. సదాశివపేట పట్టణంలో ఆదివారం సదాశివపేట ప్రయివేటు స్కూల్ మరి యు కాలేజ్ బస్సు డ్రైవర్ యూనియన్ (సీఐటీయూ) సమా వేశాన్ని స్థానిక భవిత జూనియర్ కళాశాలలో సీఐటీ యూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సమావేశంలో యూనియన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ.. ప్రయివేటు స్కూల్ కాలేజ్ బస్సు డ్రైవర్స్ అందరూ కలిసి యూనియన్ ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమన్నారు. డ్రైవర్లందరూ కలిసి ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు పాత్ర నిర్వహి స్తానన్నారు. తదనంతరం ప్రయివేటు స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా ఉపాధ ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రవాణా రంగంలో డ్రైవర్స్ పని చేస్తున్నారన్నారు. వారి సంక్షేమం గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే డ్రైవ ర్లనే బాధ్యులుగా గుర్తిస్తున్నారన్నారు. ఇటీవల కేంద్ర బీజేపీ ప్రభుత్వం హిట్అండ్రన్ పేరుతో కొత్త చట్టం తీసుకు వచ్చి.. 5 ఏండ్ల వరకు జైలు శిక్ష వేసేలా చట్టం తీసుకురా వడం దుర్మార్గమన్నారు. దేశవ్యాప్తంగా 90శాతం ప్రమా దాలు మానవతప్పిదం లేకుండా జరుగుతున్నాయ న్నారు. అలాంటప్పుడు డ్రైవర్లను బాధ్యులుగా చేయడం సరికాద న్నారు. పాలకవర్గాలు డ్రైవర్ల సంక్షేమం కోసం పాటుపడ ాలన్నారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారికి ఈఎస్, పిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశి వపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మాట్లా డుతూ.. డ్రైవర్ల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం జరిగే కార్యక్రమంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, పార్టీ మండల నాయకులు సత్యనారాయణ, అంజి, సదాశివపేట స్కూల్ మరియు కాలేజ్ బస్సు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ కాం ర్యదర్శి నరసింహులు గౌడ్ ఉపాధ్యక్షులు మైబల్లి, కోశాధికారి జగన్మోహన్ చారి, యూనియన్ నాయకులు శ్రీనివాస్, సదాశివుడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నీలం మధు సమక్షంలో కాంగ్రెస్లోకి చేరికలు

నవతెలంగాణ-గుమ్మడిదల

టీఎస్పీ గుమ్మడిదల మండలాధ్యక్ష కార్యదర్శులు నీరుడి రమేష్, శివకుమార్లు కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్లో చేరా రు. వారికి నీలం మధు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లా డుతూ.. రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమ న్నా రు. వివిధ పార్టీల నుంచి మరి కొంతమంది కాంగ్రెస్లో చేర నున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కురాలు శశికళ యాదవరెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, తుడుము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందిన మల్లికార్జున్



నవతెలంగాణ-రామచంద్రాపురం

అమీన్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెంట్ మల్లికార్జున్ ఉద్యోగ బాధ్యతలు అందరి మన్ననలు పొందేలా బాధ్యతాయుతంగా చేపట్టారని సంగారెడ్డి జిల్లా జడ్పీపి సీఈవో జానకి రామ్రెడ్డి, మేడ్చల్ జిల్లా జెడ్పీ సీఈవో దిలీప్ కుమార్, వికారాబాద్ జిల్లా జడ్పీ సీఈవో సుధీర్, మెదక్ జిల్లా జెడ్పీ సీఈవో ఎల్లయ్య తెలి పారు. రామచంద్రాపురం పట్టణంలోని అమీన్పూర్ ఎంపీపీ కార్యాలయంలో ఆదివారం సూపరింటెంట్ మల్లికార్జున్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ దేవా నంద్, సీఈవోలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లా డుతూ.. ఉద్యోగ బాధ్యతల రీత్యా మల్లికార్జున్ అందరికీ ఆద ర్శప్రాయుడన్నారు. క్రమశిక్షణతో ఎవరిని నొప్పించకుండా అంకితభావంతో 37 ఏండ్లపాటు వివిధ రకాల బాధ్యతలను చేపట్టి నేడు సూపరింటెంట్గా పదవీ విరమణ పొందడం ఆయన అంకితభావానికి నిదర్శనం అని ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. మల్లిక ార్జున్ లాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని ఉద్యోగస్తులు పని చేయాలని అప్పుడే ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా జరు గుతాయన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన మల్లికార్జున్ ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీడీవో సాయిరాం, వివిధ శాఖల అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి గంగు..



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు, ఊట్ల ఎంపీ టీసీ గంగు రమేష్, మాజీ సర్పంచ్ జింకల శివరాజ్ బృందం ఆదివారం పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్లో చేరా రు. వారికి పార్టీ కండువా కప్పి కాట శ్రీనివాస్ గౌడ్ సాదం ంగా ఆహ్వానించారు. ఈ మేరకు జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు ధమ్మగౌని రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణల సారధ్యంలో కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. అసె ంబ్లీ ఎలక్షన్లకు ముందు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్లోకి వెళ్లిన గంగు రమేష్ తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. బీఆ ర్ఎస్ పార్టీకి చెందిన జింకల శివరాజ్ కాంగ్రెస్ తీర్థం పు చ్చుకున్నారు. జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్పై ఈనెల 2న అవిశ్వాస సమావేశానికి తెరలేవడం ఈ క్రమంలోనే ఊ ట్ల ఎంపీటీసీ గంగు రమేష్ కాంగ్రెస్ లోకి వెళ్లడం హాట్ టా పిక్గా మారింది. మొత్తం మీద జిన్నారం మండలంలో కాంగ్రెస్ గులాబీ దళాల మధ్య జిన్నారం ఎంపీ పీ పీఠం దక్కే నో అన్న చందంగా మారింది. ఈ కార్యక్రమంలో గడ్డపో తా రం ఎంపీటీసీ జనాభాయ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారుల దాడులు



నవతెలంగాణ-పుల్కల్

'ఉమ్మడి మండలంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు' శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో ఇటీవలే ప్రచురితమైన వార్తకు స్పందించి ఎక్సైజ్ అధికారులు ఆదివారం ఉమ్మడి మండలంలో బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. బొమ్మరెడ్డి గూడెంలో ఓ కిరాణా కొట్టులో మద్యం అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయన్న సమాచారం దాడులు జరిపారు. అంతేకాకుండా గ్రామంలోని పలు దుకాణాల్లోనూ తనిఖీలు నిర్వహించారు. ఓ కిరాణా కొట్టులో పలు రకాల మద్యం సీసాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇకముందు ఎక్కడైనా బెల్టు షాపులు నడుస్తున్నట్లు తమ దృష్టికి వస్తే ఎంతటి వారైనా కేసులు నమోదు చేస్తావ ఎన్నా రు. కోడ్ అమలులో ఉన్నందున ఎవరూ మద్యం విక్రయిం చిన వారిపై తప్పకుండా కేసులు నమోదు చేస్తామన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రాజేష్, మహేష్



మహేష్



రాజేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రం రాయల్ జూనియర్ కళాశా లలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలో జిల్లా నూత న కమిటీని 21మందితో, 8మందితో జిల్లా ఆఫీస్ బేరర్స్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా రాజేష్, ఉపాధ్యక్షులుగా వాణి, శ్రీనివాస్, నేహారెడ్డి, కార్యదరిగా ఎర్రోళ్ల మహేష్, సహాయ కార్యదర్శులుగా పవన్, హరీష్, సాక్షి జిల్లా కమిటీ సభ్యు లుగా విష్ణు, కార్తీక్, ప్రశాంత్, వైశాలి, రవి కిరణ్ గౌడ్, రాజ కుమార్, చంద్రశేఖర్, స్వప్న, విక్టోరియాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రాజేష్, ఎర్రోళ్ల మహేష్లు మాట్లాడుతూ.. విద్యా ర్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ సమరశీల ఉద్య మాలు నిర్వహిస్తున్నదన్నారు. విద్యార్థుల సమస్యలు పరి ష్కారం కావాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేద న్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు విద్యారంగం ఎదురొ ్కంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తూ ఎస్ఎఫ ్ఐ సంఘం అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామన్నారు.

కూడవెల్లి వాగులోకి నీరు విడుదల చేయాలి





నవతెలంగాణ-తొగుట

పంటలు ఎండిపోకుండా కూడవెల్లి వాగులోకి సాగ ునీరు విడుదల చేయాలని మంత్రులు అధి కారులకు ఆదేశ ాలు జారీ చేశారని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇం చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాష్ట్ర మం త్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లను చెరుకు శ్రీని వాస్ రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రులు సాను కూల ంగా స్పందించి వెంటనే అధికారులకు ఆదే శాలు జారీ చేశారని ఆయన తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఎక్కువ వరి పంటలు సాగు తెలిపారు. వానాకాలంలో వర్షపాతం అంతంత మాత్రంగానే ఉండడంతో నీటి లభ్యత లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు సాగు చేసిన పంటలు ఎండుముకం పడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలా లు అడుగంటి పంట పొలాలకు తగిన నీరు లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుత ున్నారని మంత్రులకు వివరించారు. పంట చేతికి అందే సమయంలో సాగు నీరు అందించాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి మల్లన్న సాగర్ జలా శయం నుండి కూడవెల్లి వాగులో సాగు నీరు విడు దల చేయాలని ఆదేశాలు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సాగునీటి ఇబ్బందులు దృష్టిలో పెట్టు కొని నీటి విడుదలకు సహకరించిన మంత్రులకు శ్రీని వాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దుబ్బాక నియో జకవర్గ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా తగు జాగ్రత్తలు తీస ుకుంటామని ఆశాభా వం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభి వృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మంత్ తుల సహకారంతో తాను నిరాంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రులను కలిసిన వారిలో తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గజ్వేల్ లో రూ 3.82 కోట్లపన్నులు వసూలు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆర్థిక సంవత్సరం చివరి రోజు వరకు మూడు కోట్ల 82 లక్షల ఇంటి పన్నులు ఇతర వ్యాపార పనులు వసూలు చేసినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన కు ఇంటి పనుల చెల్లింపుకోసమై సరస్వతి శిశు మందిర్ ఇంటి పన్ను నాలుగు లక్షల 75 వేల 878 రూపాయలు చెల్లిం చగా, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఇంటి పన్ను పదిలక్షల 46వేల 644 రూపాయలు చెల్లించిన ఆయన తెలిపారు. 2022- 23 యొక్క ఇంటి పన్ను వసూలు మూడు కోట్ల ఆరు లక్షల రూపాయలు వసూలు చెయ్యగా, 2023- 24 గాను రూ 3.82 కోట్లను వసూలు చేసినట్లు ఆయన చెపా ్రు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో పరిధిలో సుదీర్ఘంగా ఇంటి టెక్స్ లు చెల్లించని వారికి అనేక అవకాశలిచ్చిందని ఆయన గుర్తు చేశారు. బెనిఫిట్స్ ఇచ్చిందని వాటి ఉపయోగించుకొని చా లామంది చెల్లించినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

మునిపల్లిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



నవతెలంగాణ-మునిపల్లి

ఈస్టర్ పండుగను పురస్కరించుకుని మండల కేంద్ర మైన మునిపల్లితోపాటు ఆయా గ్రామాల్లోని చర్చీల్లో తెల్లవా రుజామున నుంచే ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. గుడ్ ఫ్రైడే రోజున సిలువపై అవుసులు బాసిన యేసు మూడో రోజు సమాధుల నుంచి భక్తులకు దర్శనమి స్తారు. క్రీస్తు పునరుత్థానం చేసిన మహెూన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు తెలిపారు. ఆదివారం తెల్లవా రుజామున నుంచే సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలో ఏసు ప్రభు కోసం ప్రత్యేక పాటలు ఆలపించారు. మండలంలో పలు చర్చిలు క్రైస్తవులతో సందడిగా కనిపించాయి.

నవతెలంగాణ

3

మెదక్

సోమవారం | 01 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిదిలోని నస్కల్ గ్రామంలో ఒక ప్రవేట్ రైస్‌మిల్లును ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పని చేసి ధాన్యాన్ని నుర్పిడి చేయడానికి ఎంతో సులువుగా ఉంటుందన్నారు. ఆరుగాలం శ్రమించిన రైతున్నల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైస్‌మిల్లు ఏర్పాటుకు సహకరిస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం రేంవత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, పిసిసి సభ్యులు సుప్రభాతా రావు, చప్పెట ముత్యం రెడ్డి, దేమే యాదగిరి, పంజా మహేందర్, మారుతి, నసీరోద్దిన్, గందె రాములు, సత్యనారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, నరేందర్, మహేష్, రమేష్, రవి, కిషన్, నాగరాజు, రవీందర్, సేనాపతి, వెంకటగౌడ్, లక్ష్మణ్ గౌడ్, లస్మాగౌడ్, శ్రీకాంత్, కాకి రాజయ్య, మంగ్యా , బాస్కర్ పాల్గోన్నారు.

గ్రామదేవతలకు బండ్ల ఊరేగింపు



నవ తెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంలో దుర్గమ్మ పోచమ్మ గ్రామ దేవతల జాతర ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అమ్మ వార్లకు డప్పు చప్పులతో, నృత్యాలు చేసుకుంటూ గ్రామ ప్రజలు బండ్లు ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతపురం ఆలయంలో భక్తులు వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఆదివారం తెలిపారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జిపిఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందన్నారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించినా, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి-విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్‌ను తమ ఫోన్‌లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. అదేవిధంగా 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్‌లను గోప్యంగా ఉంచనున్నట్లు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని గోమారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1993 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం గోమారం పాఠశాల ఆవరణలో 31 సంవత్సరాల తర్వాత అందరూ కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వారి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు.

ఏప్రిల్ 1న మెదక్ ఐబిలో రాజ్యాంగ రక్షణ సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రాజ్యాంగ రక్షణ యాత్రలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన మెదక్ ఐబిలో రాజ్యాంగ రక్షణ యాత్ర కొరకు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ రాకం శ్రీరాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల అశోక్, ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉరట్ల శివ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దాడిగా నరేష్ పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున ఈ సమావేశానికి మాల మహానాడు జిల్లా స్థాయి నాయకులు మెదక్ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు మండలాల ముఖ్య నాయకులు మాల మహానాడు అనుబంధ సంఘాలు నాయకులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాక్ పెయింటింగ్ పరిశోధన

కే పి రావు ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ

నవతెలంగాణ- వెల్దుర్తి



మండల పరిధిలో హస్తాల్ పూర్ గ్రామ శివారులో పాండవుల గుట్టపై పదివేల సంవత్సరాల క్రితం రాక్ పెయింటింగును ఆదివారం హైదరాబాద్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రొఫెసర్ కేపీ రావు . ప్రవీణ్ రాజ్ బృందంతో కలిసి పరిశోధనలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తాల్ పూర్ గ్రామ శివారులో పాండవుల గుట్టపై ఎర్ర సిరతో స్త్రీ పురుషులు ఒకరు ఇద్దరు కలిసి నాట్యం చేసినట్లు సూర్యచంద్రులను చిత్రీకరించినట్లు ఆనవాయితీ స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దాదాపు పది మీటర్ల పొడవున రాతలు కనిపిస్తున్నాయన్నారు. ఈ రాతలను బట్టి దాదాపు పదివేల సంవత్సరాల క్రితం మొసోలికు ప్రాంతం సామ్రాజ్య యుగంలో రాతలు రాసినట్లు కనిపిస్తున్నట్లు తెలిపారు. ఒకరి చేతిని ఒకరు పట్టుకొని ఒక నలుగురైదురు మనుషులు డాన్స్ చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. ఈ పెయింటింగ్స్ ఇప్పటివరకు చెక్కుచెదరలేదన్నారు. ఇక్కడ ప్రాంతం చాలా ప్రశాంతంగా ఉందని ప్రభుత్వం చర్యలు తీసుకొని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే ఏకనామికల్‌గా స్టడీ పర్పస్‌గా అభివృద్ధి చేయడానికి ఇక్కడి ప్రాంతం విశాలంగా ఉందన్నారు. పక్క నుంచి కాలేశ్వరం కాలువ రహదారి కూడా బాగానే ఉందన్నారు. ఒకవైపు సహజ సిద్ధంగా వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కూడా విరజిల్లిందన్నారు. వీరి వెంట గ్రామస్తులు విష్ణు, రాజు తదితరులు ఉన్నారు.

కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులుపై కేసు నమోదు

నవతెలంగాణ-మెదక్

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మెదక్ పట్టణానికి చెందిన ఐదో వార్డు కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులుపై పట్టణ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌పై ఇటీవల జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మెదక్ పట్టణ 5వ వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పట్టణ సిఐ దిలీప్ కుమార్ పలు సెక్షన్ల క్రింద కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులుపై కేసు నమోదు చేశారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పూజల హరికృష్ణ

నవ తెలంగాణ-సిద్దిపేట



పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. హైదరాబాదులో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచేందుకు సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం ప్రారంభించామని, నియోజకవర్గంలో ఏదైనా సమస్యలు ఉంటే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వచ్చి కలిసేలా ఏర్పాట్లు చేసినట్లు సీఎం దష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. సిద్దిపేట అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎంను కోరినట్లు చెప్పారు.

బీఎస్పీ అసెంబ్లీ నూతన అధ్యక్షుడి నియమాకం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన మాతంగి తిరుపతి బీఎస్పీ మానకొండూర్ అసెంబ్లీ నూతన అధ్యక్షుడిగా నియమించినట్లు బీఎస్పీ జిల్లాధ్యక్షుడు దొడ్డె శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో బీ.ఎస్పీ అసెంబ్లీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించామని శ్రీనివాస్ తెలిపారు. తనపై నమ్మకంతో అసెంబ్లీ అధ్యక్షుడిగా నియమించిన బీ.ఎస్పీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి

- అమలు చేయని హామీలు, మోసపూరిత మాటలు
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ- నిజాంపేట

మాయ మాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పార్లమెంటు ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కరువు తెచ్చిందన్నారు. ఎక్కడ చూసినా ట్రాన్స్ఫార్మర్లు పేలిపోతున్నాయని, బోరు మోటర్లు కాలిపోతున్నాయన్నారు. 24 గంటల కరెంటు ఇవ్వకపోవడంతో వరి, మొక్కజొన్న పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. మెదక్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, రిటైర్డ్ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అధికారంలో ఉన్న బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ ,ప్రజలకు రైతులకు చేసిందేమీ లేదన్నారు. రూ.4 వేల పింఛను, రూ.500కు గ్యాస్ సిలిండర్ వచ్చిన వారు కాంగ్రెస్‌కు, రానివారు కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. వెంకట్రామిరెడ్డిని గెలిపించుకున్నట్లయితే మెదక్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వ్యక్తి అన్నారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపోటములు సహజమని నిజాంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్ ఎన్నికల ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, మండల ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు, వైస్ ఎంపీపీ అందే ఇందిరా, నిజాంపేట పిఎసిఎస్ చైర్మన్ పప్పుల బాపిరెడ్డి, సంపత్ , కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, బాల్ రెడ్డి, రంజిత్ గౌడ్, లద్ద సురేష్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ పప్పుల కృష్ణారెడ్డి ,రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం , రెడ్డి శెట్టి రవీందర్ ,మావురం రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తా

ఒక్క రూపాయికి బిఆర్ఎస్ శ్రేణులకు ఫంక్షన్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం

మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి

నవతెలంగాణ- కౌడిపల్లి

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే కోట్ల రూపాయలతో పివిఆర్ ట్రస్ట్‌ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఇతర గ్రూప్స్ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రాయలపూర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎలక్షన్లో మెదక్ ఎంపీగా గెలిపిస్తే పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుపేదలకు ట్రస్టు ద్వారా సేవలందిస్తానని తెలిపారు పీడిగా జాయింట్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా నిర్వహించిన విధులలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలతో అనుబంధం ఉన్నదని తెలిపారు సుదీర్ఘంగా మెదక్ గడ్డపై ఏడు సంవత్సరాలు వివిధ హోదాలలో నిజాయితీగా మచ్చలేని అధికారిగా పనిచేసి దేశంలో ఎక్కడా లేని విధంగా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీమంత్రి హరీష్ రావుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పివిఆర్ ట్రస్టు ద్వారా లావాదేవీలు ఆన్లైన్ చేసి వెబ్సైట్లో ఉంచడం జరుగుతుందన్నారు. విజయం సాధించిన వెంటనే 9 మాసాలలో ఏడు నియోజకవర్గాలలో 7 ఫంక్షన్ హాళ్లు నిర్మించి కేవలం ఒక్క రూపాయికే బిఆర్ఎస్ శ్రేణులకు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన గెలుపు కోసం వెంకట్రాంరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. పరిపాలనపై మంచి అనుభవమున్న వ్యక్తి వెంకటరామిరెడ్డి అని తెలిపారు. వెంకట్రాంరెడ్డిని మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్లపోచమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో మోహన్ రెడ్డి పూజారి శివప్ప ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు . ఈ సమావేశంలో ఎంపిటిసిల ఫురం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్, నాయకులు నాయకుడ శ్యాంసుందర్రావు , కాంతారావు, నాయకోటి లింగం పటేల్, దుర్గా రెడ్డి మహిపాల్ రెడ్డి ముకుంద రెడ్డి కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మంచితనమే.. చేరికల సంఖ్యను పెంచుతుంది

అధికారంలో ఉన్నప్పుడు అందరినీ ఆదుకున్నా

వెంట వచ్చేది ఎవరు..? రాని వారెవరు..?

చేరికలతో తన బలాన్ని తేల్చుకోనున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

6న తుక్కుగూడలో జరిగే రాహుల్ గాంధీ సమక్షంలో భారీగా చేరికలు

నవతెలంగాణ-చిలిపిచేడ్



తన మంచితనమే కాంగ్రెస్ పార్టీలో చేరికల సంఖ్యను పెంచుతుందని తద్వారా తన బలాన్ని తేల్చుకోనున్నట్లు నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. గత పదేళ్ల కాలంగా బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా కొనసాగిన ఆయన ఇటీవల పార్టీ మారేందుకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. అయితే అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన సేవలే తమకు గుర్తింపునిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాను పార్టీ మారుతున్న నేపథ్యంలో పదవులు పొందిన కొందరు నాయకులు తన వెంట వస్తారా... ? లేదా తెలుసుకునే సమయం వచ్చిందని మదన్ రెడ్డి కొందరి నాయకులతో అంటున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

రెండు సార్లు నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన అప్పట్లో నాయకులకు సర్పంచ్ టికెట్లు, సొసైటీ చైర్మన్లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, ఆత్మ కమిటీ చైర్మన్‌లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా అవకాశాలు ఇచ్చి తనదైన శైలిలో గెలిపించుకొని పదవులకు అర్హులను చేసిన ఘనత మదన్ రెడ్డి కే దక్కిందని మదన్ రెడ్డి అనుచర వర్గం నాయకులు గుర్తు చేసుకుంటున్నారు. అలాగే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న మదన్ రెడ్డి ప్రస్తుతం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ అవకతప్పదని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా ఎప్రిల్ 6న తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు మదన్ రెడ్డి వెంట పెద్ద సంఖ్యలో చేరే అవకాశమున్నట్లు స్పష్టమవుతోంది. పదేళ్ల కాలంలో మదన్ రెడ్డి వెంట నడుస్తూ వివిధ రకాల పదవులు అనుభవించిన ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి మదన్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేదెవరు.? వెళ్లని వారు ఎవరు.? అని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పరీక్షించుకునే సమయం ప్రస్తుతం వచ్చిందంటూ ఆయన వెంట ఉన్న నాయకులు చర్చించుకుంటున్నారు. చివరికి ఎవరు వెళ్తారో.. ఎవరుంటారో వేచి చూడాల్సిందే..

కన్ఫ్యూజన్‌లో క్యాడర్

మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పార్టీ మారనుండడంతో నియోజకవర్గ కేడర్ అయోమయంలో పడింది. ఈ క్రమంలో పార్టీ మారితే మంచిదా మారకపోతే మంచిదా అన్న ఆలోచనలు నాయకుల్లో అయోమయాన్ని కలిగిస్తున్నాయి. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కొందరి నాయకులకు వరుసగా ఫోన్ చేస్తున్నట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికలవేళ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మారుతున్నప్పటికీ ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మౌనం పాటించడం దేనికి సంకేతమనే పలు అనుమానాలకు తావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో ఖాళీ అవుతుందా.. అనే సంకేతాలు బలంగానే వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఏమవుతుందో.. ఇలాంటి నియోజకవర్గాల్లో గులాబీ బాస్ ఎలాంటి వ్యూహం ప్రదర్శిస్తారో వేచి చూడాలి మరి.

కార్యకర్తలను పట్టించుకోని శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ-మిరుదొడ్డి



దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్యకర్తలను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్యాలా యాదగిరి, కరికే స్వామిలు ఆరోపించారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి ఉన్నత స్థానాన్ని విలువలను ఇవ్వడం సరికాదన్నారు. కార్యకర్తలు లేకుండా నాయకులెలా అవుతారన్నారు. పార్టీ జెండాలు కట్టి కండువాలు మోస్తూ జెండాలు మోసిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధును అధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

లింగాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్, గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఏపిఎం బాబురావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,203లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ2,183లు క్వింటాలకు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిసి మహేందర్, ఉజ్వల గ్రామ సంఘం అధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, సంఘం సభ్యులు, రైతులు హమాలి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ -నంగునూరు



మెదక్ కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థిగా ముదిరాజ్, సామాజిక వర్గ నాయకులు నీలం మధుకు ఇవ్వడం పట్ల బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులు ముదిరాజ్, సామాజిక వర్గాన్ని అనగదొక్కేందుకు, రాజకీయంగా ఎదగకుండా చేసేందుకు విశ్వ ప్రయత్నాల్లో భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించలేదని పేర్కొన్నారు. కానీ నేడు సవతి తల్లి ప్రేమను వెలగబోస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితితుల్లో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలపై పెట్టుకున్న నమ్మకమే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భారీ మెజారిటీతో గెలుస్తారన్నారు.

కాశిరెడ్డిపల్లి మల్లన్న స్వామి జాతరకు విరాళం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో గల మల్లన్న స్వామి జాతర ఉత్సవాల కోసం నిర్వాహకులకు ఆదివారం మర్కుక్ ఎం.పీ.పీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం యాదవ్‌లు రూ. 10వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని మల్లన్న స్వామి జాతర ఉత్సవాల కోసం తమ వంతు విరాళం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు కనకసేన తదితరులున్నారు.

కన్నుల పండువగా ఈస్టర్ వేడుకలు

క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

మెదక్ చర్చికి పోటెత్తిన భక్తజనం

దైవ సందేశం అందజేసిన ప్రిసిబిటర్ ఇంఛార్జి శాంతయ్య



నవతెలంగాణ-మెదక్

ఏసు క్రీస్తు పునరుత్తానుడైన సందర్భంగా జరుపుకునే ఈస్టర్ వేడుకలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రార్థనా మందిరాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిలో ఉదయం 4:30 గంటల నుంచి ఏసు పునరుత్థానమును గుర్తు చేసుకుంటూ ఆరాధన కొనసాగించారు. చర్చి ప్రిసిబిటర్ ఇంఛార్జి రెవరెండ్ శాంతయ్య గురువులు భక్తులనుద్దేశించి దైవ సందేశాన్ని అందజేశారు. మెదక్ పరిసర జిల్లాలతో పాటు పలు రాష్ట్రాల నుంచి క్రైస్తవులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయం భక్తులతో పోటెత్తింది. దైవారాధన, ప్రతేక ప్రార్థనలు, భక్తి గీతాలతో ఏసుక్రీస్తును స్మరించారు. చర్చి ప్రాంగణంలోని భారీ శిలువ వద్ద కొవ్వొత్తులను వెలిగించి వేడుకున్నారు.



నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో గల లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో హనోక్ కృష్ణ హెబ్సిబా రేణుకా ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఈస్టర్ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన 50 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు హనోక్ కృష్ణ హెబ్సిబా రేణుకా మాట్లాడుతూ ఏసుప్రభు మహిమ సర్వలోకము నుంచి తిరిగి మూడు రోజులకు లేచారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని వారు కోరారు. ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ప్రజల పైన ఉంటాయన్నారు. ప్రతి సంవత్సరం ఈస్టర్ వేడుకలను ఎల్లప్పుడూ ప్రజలు సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలన్నారు. అనంతరం హనోక్ కృష్ణ హెబ్సిబా రేణుకాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాజర్, దివ్య సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

వ్యాయమ పరికరాల ఏర్పాటు



నవ తెలంగాణ-నిజాంపేట : దాతల సహకారంతో ఆదివారం పుల్-అప్ బార్, పుష్-అప్ బార్, వాకింగ్ ట్రాక్, పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలు, నిర్వాహకులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఈ రోజుల్లో ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా సాధించగలమన్నారు. గ్రామంలో అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో దాతల సహకారంతో వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వ్యాయామ క్రీడా స్థలాన్ని పిల్లలు, యువకులు, గ్రామ పెద్దలు ఉపయోగించుకొని మంచి ఆరోగ్యవంతమైన గ్రామాన్ని నిర్మించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిపి స్వామి,బట్టమహేష్, ప్రసాద్, ప్రశాంత్ గౌడ్, తిర్మల్, తిరుపతి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, తిరుపతి, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక ఎదుగుదలకు బేయర్ మొక్కజొన్న



జిల్లా మెనేజర్ విక్రమ్‌రెడ్డి
నవతెలంగాణ-కోహెడ

రైతుల ఆర్థిక ఎదుగుదలకు బేయర్ కంపెనీ మొక్కజొన్న వంట సహకరిస్తుందని జిల్లా మెనేజర్ విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతుల మొక్కజొన్న పంటల వద్ద క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేయర్ కొత్తరకం హైబ్రీడ్ డీకేసీ 9217 చీడపీడలకు, తెగుళ్ళకు, గాలివానలకు పడిపోకుండా ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటుందన్నారు. అలాగే రైతులకు అధిక దిగుబడులను ఇస్తుందని సూచించారు. రైతులు ఆర్థిక ఎదుగుదలకు సరైన మొక్కజొన్న విత్తనాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ పి.చొక్కరావు, జి.వేణుగోపాల్, సూపర్‌వైజర్ సంపత్, కంపెనీ మండల ప్రతినిధి సంతోష్‌కుమార్, రమేష్, శ్రీకాంత్, బాబు, సంజీవ్, ఆత్మకూరి రాజ్‌కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రాముడి తలంబ్రాల తయారీలో పాల్గొన్న భక్తులు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని చంద్ ఖాన్ మక్త గ్రామంలో ఆదివారం భద్రాచలం రాములవారి తలంబ్రాలు శ్రీ రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తయారు చేసినట్లు రామకోటి రామరాజు తెలిపారు. రెండు గంటల పాటు రామనామ స్మరణ చేస్తూ సుమారు 100 మంది రాముడి తలంబ్రాలను తయారు చేశారు. తమ చేతులతో చేసిన తలంబ్రాలను భద్రాచలంలో రాముడికి ఉపయోగించడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సజ్జనిత భిక్షపతిరెడ్డి, మాజీ సర్పంచ్ నీలకంటయ్య, కో ఆపరేటివ్ డైరెక్టర్ పద్మారెడ్డి, నారమైన బాబు, కృష్ణ, సత్తయ్య, సత్తయ్య, అశోక్, డీలర్ లావణ్య, వార్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి దాసరి ప్రశాంత్
నవ తెలంగాణ- సిద్దిపేట

మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు ఇవ్వలేదని, వసతి గృహాలకు కేటాయించిన మిస్ బిల్లుల బడ్జెట్‌ను కూడా ఈ కుబేర్ నుండి విడుదల చేయలేదని, వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టోకెన్ల గడువు ముగుస్తుందని, ఆ కాలేజీల, వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసిన వారి పరిస్థితి ఏమిటని, ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలోని వసతి గృహాలకు బడ్జెట్ రాక, ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందని, దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదని, డైట్ బిల్స్ ఇవ్వలేదని, నాటి ప్రభుత్వ నిర్వాకం వల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, వసతి గృహ టెండర్ దారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయన్నారు. మార్చి 31వ తేది నాటికి టోకెన్ల గడువు ముగుస్తుందని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని అనేక రూపల్లో తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్, మెస్ బిల్లుల చెల్లింపులో స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. స్కాలర్షిప్ రాక పేద విద్యార్థులు మధ్యలోనే చదువును ఆపేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలని, నిధుల విడుదల కోసం ప్రభుత్వం జారీ చేసిన టోకెన్లకు సంబంధించి నిధులను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ , జిల్లా సహాయ కార్యదర్శి చెప్యాల సంతోష్, నాయకులు భాను, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగం ఆవిష్కరణ, గోమాత పూజ



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ, గోపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ ముక్కోటి దేవతలు కొలువైన గోమాతకు పూజ చేయడం సంతోషకరమని, ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని గోవును పూజించాలని కోరారు. అలాగే నూతనంగా ఎన్నికైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య శేఖర్, ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్, కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, భద్రయ్య, రవి, మధు, కృష్ణమూర్తి, కైలాస ప్రశాంత్, కాశీనాథ్, సిరిపురం సత్యనారాయణ, అత్తెల్లి రాజేశం, గుడాల శ్రీనివాస్, గందే సంతోష్, ఆర్యవైశ్య నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సతీష్ కుమార్‌కు రసాయణ శాస్త్రంలో డాక్టరేట్





నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని ఉస్మానియా యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీలో రసాయన శాస్త్ర విభాగంలో అధ్యాపకుడుగా సతీష్ కుమార్ పనిచేస్తున్నారు. పప్పుల సతీష్ కుమార్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ నావెల్ 1,3-తయజోల్ స్కాఫోల్డ్స్ - ఇన్ సిలికో మోడలింగ్, యాంటీ డయాబెటిక్ అండ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ యాక్టివిటీ స్టడీస్" అనే అంశంపై గత ఐదు సంవత్సరాలుగా విస్తృత పరిశోధన చేసి, సమర్పించిన సిద్ధాంత గ్రంధానికి రసాయన శాస్త్ర విభాగంలో ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. ఈ పరిశోధన ద్వారా సతీష్ కుమార్ సంశ్లేశించిన రసాయన అణువుల మధుమేహ నియంత్రణ, వాపు సామర్థ్యాలను విశ్లేషించారు. వీరికి హైదరాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఫర్ ఉమెన్ కోటి, ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ ఆలియా బేగం పర్యవేక్షకురాలుగా వ్యవహరించారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, స్కూల్ విద్యాభ్యాసాన్ని బీబీపేట ప్రభుత్వ పాఠశాలలో, కళాశాల విద్యను కామారెడ్డిలో, ఉన్నత విద్యను (పీజీ) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేటలో పూర్తి చేసుకున్నారు. మొదటి నుంచి పరిశోధనలపై మక్కువ పెంచుకున్న సతీష్ కుమార్ యుజిసి గుర్తింపు పొందిన జర్నల్స్‌లో మూడు అనుబంధ అంతర్జాతీయ గ్రంథాలలో ఐదు పరిశోధన పత్రాలను సమర్పించారు. సేయింట్ ఆన్స్ కళాశాల, హైదరాబాద్ వారు మార్చ్ 2021లో నిర్వహించిన అంతర్జాల అంతర్జాతీయ సదస్సులో మౌఖిత ప్రదర్శనకుగాను ఉత్తమ పురస్కారం అందుకున్నారు. కాకతీయ డిగ్రీ కళాశాల, హన్మకొండ వారు సెప్టెంబర్ 2022లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో పోస్టర్ ప్రదర్శనలో ఉత్తమ పురస్కారం అవార్డ్, అభినందనలు అందుకున్నారు. 2012 వ సంవత్సరంలో ప్రతిష్టాత్మక యుజిసి నెట్ అర్హతను కూడా సాధించారు. గతంలో 15 సంవత్సరాలకు పైగా స్వయం ప్రతిపత్తి కలిగిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. రవినాథ్ రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్. విదిష, రసాయణశాస్త్ర అధ్యాపకులు ఉపేందర్, అశోక్, స్వప్న, స్వాతి కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాసం శ్రీనివాస్, పీజీ విభాగాల కోఆర్డినేటర్ డాక్టర్ అయోధ్య రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల సుదర్శనం, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ మధుసూదన్, రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. తన పరిశోధన ప్రయాణంలో నిత్యం తన వెన్నంటి ఉంటూ, ఎల్లవేళలా అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ, ఉన్నత డిగ్రీని పొందడానికి కారకులైన తన తల్లిదండ్రులకు, భార్యాపిల్లలకు, కుటుంబ సభ్యులకు, గురువులకు, సహోద్యాపకులకు, మిత్రులకు, పరిశోధనలో పర్యవేక్షకురాలిగా వ్యవహరించి, మార్గ నిర్దేశనం చేసిన సహాయ ఆచార్యులు డాక్టర్ ఆలియా బేగంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధిపై ఎన్ఎస్ఎస్ గ్రూప్ దృష్టి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంపులో భాగంగా నాల్గవ రోజు డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచారు. అలాగే గ్రామంలోని ప్రతి వీధిని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారి విజయ భాస్కర్ రెడ్డి వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ "దేశాభివృదికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్న గాంధీ మాటలను" స్పూర్తిగా తీసుకొని గ్రామంలోని వీధులను, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రేష్ఠమైన పునారుత్థానం 'ఈస్టర్'



నవతెలంగాణ-బెజ్జంకి

క్రైస్తవులు ఈస్టర్ పండుగ వేడుకను యేసుక్రీస్తు మరణించి తిరిగి సజీవుడుగా లేచిన శ్రేష్ఠమైన పునారుత్థాన పర్వదినముగా భావించి ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చీల్లో ఈస్టర్ పర్వదిన వేడుకలను క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలతో నిర్వహించారు.

నవతెలంగాణ-చేర్యాల

ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని షాలేము ప్రార్థన మందిరంలో బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యేసుక్రీస్తు పునర్థాన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికి ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు అందె విజయ్ కుమార్ తెలిపారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ కాంగ్రెస్



నవతెలంగాణ-జగదేవపూర్

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీలో ఎంపీ అభ్యర్థి లేదా తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారిని వదిలి కొత్త జిల్లా వారికి ఎంపీ టికెట్ ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో గల ఓ ప్రయివేటు పంక్షన్ హాల్‌లో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యలమంలో కష్టపడి పనిచేసిన వ్యక్తి బీఅఆర్ఎస్ పార్టీలో లేదా అంటూ ప్రశ్నించారు. రెండు పార్టీలకు సూట్‌కేసులు ఇచ్చేవారు మాత్రమే ఎంపీ అభ్యర్థులు అయ్యారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని చెప్పడమేంటన్నారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్‌లో రైతుల దగ్గర దోచుకున్న భూముల డబ్బులు ఖర్చు పెట్టడంతో రైతుల బతుకులు మారవన్నారు. రెండు సాగర్ల పేరుతో రైతులను నట్టేట ముంచింది రైతులు ఇంకా మరిచిపోలేదు అన్నారు. ఎంపీ ఎన్నిక డబ్బుల కోసం కాదని ప్రజల శ్రేయస్సు కోసం జరుగుతుందన్నారు. ఇవ్వాళ డిపాజిట్ రాని వ్యక్తులు కూడా కొబ్బరికాయలు కొడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్‌లో పదవులు అనుభవించిన వ్యక్తులు మళ్ళీ కాంగ్రెస్‌లో చేరుతున్నారంటే ఎప్పుడు వారికి పదవులు ఉండాలని, దోచుకున్నవి దాచుకోవాలని పార్టీ మారుతున్నారన్నారు. ఇవ్వాళ ఎంపీ ఎన్నికలు అంటే మోడీ కోసం జరుగుతున్న ఎన్నిక అని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పెరా ప్రసాద్ రావు, బిజెపి మండల అధ్యక్షుడు ఐలయ్య, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం శ్రీధర్, వట్టిపల్లి ఎంపిటిసి స్రవంతి శివకుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రములు, రాష్ట్ర నాయకులు ధరమ్ గురువారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు బీమారి గణేష్, మండల నాయకులు సుంకు కుమార్ ,మంజే నర్సమ్మ నాయకులు హరికిషన్, నాగరాజు,సుధాకర్, రాజ్ కుమార్, కర్ణాకర్, అజిత్రెడ్డి, యాదగిరి,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

అలరించిన ఆశుకవితా పద్యధార సాహిత్యం



నవ తెలంగాణ-సిద్దిపేట

నేటి సమాజానికి సాహిత్యం ఎంతో అవసరమని ప్రముఖ సంస్కృత పద్యకవి దోర్బల ప్రభాకరశర్మ అన్నారు. ఆదివారం హరిహర రెసిడెన్సి సమీపంలో గల లలిత చంద్రమౌళీశ్వర దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా అశు కవితా పద్యధార కార్యక్రమం నిర్వహించారు. లలిత చంద్రమౌళీశ్వర దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా అవధానులు ములుగ అంజయ్య, తీగుళ్ళ శ్రీకాంతశర్మ ఆధ్వర్యంలో ఆశు కవితా పద్యధార ఎంతగానో ఆకట్టుకుంది. పృచ్ఛకుదు ఇచ్చిన అంశాలను, అవగాహనలు ఎంతో చాకచక్యంగా పద్య రూపంలో అందించడంతో శ్రోతలను అలరించడం జరిగింది. చిన్నారుల కూచిపూడి నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమాలలో చంద్రమౌళీశ్వర దేవాలయ నిర్వాహకులు పందిరి రాధాకృష్ణ , రాష్ట్రస్థాయిలోని ప్రముఖ పద్య కవులు కంది శంకరయ్య, ఉండ్రాళ్ళ రాజేశం, లక్ష్మయ్య, లింగేశ్వర శర్మ, శివకుమార్, మంచినీళ్ల సరస్వతి, మానస, నాగలత, సంధ్యారాణి, బస్వరాజుకుమార్, శిఖాగణేష్, పద్మ, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు కేశవరావు క్షమాపణ చెప్పాలి



ఉద్యమ కళాకారుడు పిన్నింటి దాసు
నవ తెలంగాణ-కొమురవెల్లి

కళాకారుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన కె.కేశవరావు తెలంగాణ కళాకారులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమ కళాకారుడు పిన్నింటి దాసు డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పాటలు పాడినందుకో, డాన్సులు, ధర్నాలు, చేసినందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదని కే కేశవరావు చేసిన వ్యాఖ్యలు ఉద్యమ కళాకారులను అవమానపరిచేలా ఉన్నాయన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేసిన కళాకారుల మనోభావాలు దెబ్బ తినే విధంగా కేశవరావు మాట్లాడడం తగదన్నారు. భార్య పిల్లల్ని వదిలి, తిండి తిప్పలు లేకుండా ఎక్కడబడితే అక్కడ ప్లాట్ఫారాల మీద పడుకున్న రోజులను గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నో ధూం ధాంలు రాస్తారోకోలు, రైలురోకోలు వంటవార్పు కార్యక్రమాలు, ర్యాలీలు ఇలా అనేక కార్యక్రమాలు చేసి తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించి, తెలంగాణ వచ్చేంతవరకు కొట్లాడిన చరిత్ర తెలంగాణ కళాకారులదని వివరించారు. అలాంటి కళాకారుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడిన కేశవరావు వెంటనే కళాకారులకు క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ కళాకారులు భుజంగం, ఎర్రవెల్లి శ్రీనివాస్, బిక్షపతి, కర్ణాకర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

మాస్టర్ మైండ్ పాఠశాలలో నాణ్యమైన బోధన



చైర్మన్ సంగాని రాజు
ఆకట్టుకున్న విద్యార్థుల నత్య ప్రదర్శనలు
నవతెలంగాణ- సిద్దిపేట రూరల్

మాస్టర్ మైండ్ పాఠశాలలోనే నాణ్యమైన బోధన చెప్పడం జరుగుతుందని చైర్మన్ సంగాని రాజు అన్నారు. శనివారం రాత్రి సిద్దిపేట కోమటి చెరువు ఓపెన్ ఆడిటోరియంలో రాజిల్ డాజిల్ మాస్టర్ మైండ్ రెండవ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు ఆటలు, పాటలు, సంస్కృతి ప్రదర్శన కార్యక్రమాలు అక్కడ ఉన్న వాళ్ళను అబ్బురపరిచే విధంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సంఘాని రాజు మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులుకు మార్కుల కంటే క్రమశిక్షణ అవసరమని తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలకు టీవీ, సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచి పుస్తకాలు చదివించడం నేర్పాలన్నారు . చదువుతో పాటు ఆటలు పాటలు క్రీడలు వ్యాయామం వంటి వాటిని ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల బోధన తల్లిదండ్రుల ఆచరణ జోడైతే విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించిన వాళ్ళమవుతామని సూచించారు. పాఠశాల అనేది జీవితంలో పునాది లాంటిదని దీని ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాళవిక, మేనేజ్మెంట్ హరిపాల్, సాయినాథ్, మహేశ్వర్ రెడ్డి ,సంపత్, అకాడమిక్ డైరెక్టర్ విజయ, లావణ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు అధిక మెజార్టీ ఇవ్వడం ఖాయం



నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మండలం నుంచి అధిక మెజార్టీ ఇవ్వడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం అన్నారు. ఆదివారం కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలం మధుకు మండలం నుంచి అధిక మెజార్టీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో ప్రభుత్వ సంక్షేపథకాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జోగ్యారి భాస్కర్ గుట్టల్ మహేష్, మహేందర్ రెడ్డి, జగ్గ స్వామి, శ్రీనివాస్, రామచంద్రం ,సుదర్శన్ కన్నా రెడ్డి, రాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎడారిని గోదావరి చేసిన ఘనత కేసీఆర్‌దే



కాళేశ్వరం తెచ్చిన కేసీఆర్‌ను మరవొద్దు
పెద్దమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారి నుండి కాళేశ్వరం నీళ్లతో గోదావరి గా మార్చిన ఘనత కేసీఆర్ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు . ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం సీతారాం పల్లి శంకర్ నగర్ లో జరిగిన పెద్దమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం లో పాల్గొన్నారు. ముందుగా అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రం ఏర్పడిన వెంటనే కాళేశ్వరం నీళ్లు తీసుకువచ్చి తెలంగాణ ఎడారి ని గోదారి గా మార్చారు అని అన్నారు. మండుటెండల్లో చెరువుల్లో నీళ్లతో మత్తళ్లు దుంకుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం నీళ్లు తెచ్చిన కెసిఆర్ ను మరువొద్దు అన్నారు. పెద్దమ్మ దయ దీవెన వల్ల రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రూ, 12 లక్షలతో ఆలయాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ ఎల్లవ్వ, నాయకులు నాగరాజు తదితరు పాల్గొన్నారు.

పోలీసులను పెట్టి భూసేకరణ చేయొద్దు



ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి
నవతెలంగాణ- గజ్వేల్

రీజినల్ రింగ్ రోడ్డు కోసం రైతుల భూములను పోలీసులు పెట్టి స్వీకరించొద్దని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కమిషనర్ ఉప్పల మెట్టయ్య ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎకరాకు 30 లక్షల చొప్పున ఇవ్వాలని ప్రతి కుటుంబానికి 250 గజాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో భూ నిర్వాసితులను 250 గజాలు ఇచ్చి కేసీఆర్ ఆదుకున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం త్రిబుల్ ఆర్ రింగురోడ్డుకు ఎకరాక రూ.30 లక్షలు ఇచ్చి 250 గజాల ప్లాట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎక్కడ కూడా పోలీసులను ఉపయోగించకూడదన్నారు. ఎకరానికి ఏడు లక్షలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేస్తే గజ్వేల్ నియోజకవర్గంలో రింగ్ రోడ్డులో భూములు కోల్పోయే రైతులతో రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామన్నారు. రైతులకు భరోసా ఇచ్చి భూములు సేకరించాలన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కింద రైతు బంధు పథకంగా రూ.15 వేలు ఇప్పటివరకు రైతు ఖాతాలో వేయలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, రాష్ట్ర నాయకులు ఎల్లయ్య, విరాసత్, కౌన్సిలర్‌లు మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, అత్తిలి శ్రీనివాస్, చందు, శ్రీనివాస్ రెడ్డి, హైమత్, స్వామి చారి, సంజయ్ పాల్గొన్నారు.

పరిమితికి మించి డబ్బు తీసుకెళ్లరాదు



రాయపోల్ ఎస్ఐ ఘుపతి
నవతెలంగాణ -రాయపోల్

వాహనదారులు ఎలాంటి ఆధారాలు లేకుండా పరిమితికి మించి డబ్బులు తీసుకెళ్లరాదని, 50 వేలు మాత్రమే తీసుకెళ్లడానికి ఎన్నికల కమిషన్ అనుమతించిందని రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు. ఆదివారం సాయంత్రం రాయపోల్ మండలంలోని వీరానగర్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఉందని దానిలో భాగంగానే ముమ్మారంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పంపిస్తామని, ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా చర్యలు తీసుకునేందుకు తనిఖీలు ముమ్మరం చేశామని ముఖ్యంగా కారులో ప్రయాణించే ప్రయాణికులపై దష్టి పెడుతున్నామన్నారు. వాహనదారులు ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్లరాదన్నారు. కేవలం రూ. 50 వేలు మాత్రమే తీసుకెళ్లొచ్చుని అంతకంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే కచ్చితంగా వాటికి సంబంధించిన ఆధారాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరీడియన్‌లో ఘనంగా కల్చరల్ కార్నివాల్



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వేసిన నాటకాలు, రకరకాల వేషధారణలు, నత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లల ప్రగతికి సంబంధించి అకాడమిక్స్‌లో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ బహుమతులు, అలాగే క్రమశిక్షణకు సంబంధించిన మెమెంటోలు అందజేశారు. రకరకాల వేషధారణలతో నత్యాలు చేసిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నారులు తల్లిదండ్రుల గొప్పతనం గురించి చేసిన నత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2వ తరగతి చిన్నారులు వారి తండ్రులతో కలిసి చేసిన నత్యం అందరి మనసును కదిలించింది. పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ సిద్దిపేటలోని ఏ ఇతర పాఠశాలలు అందించలేని నాణ్యమైన విద్యను, విద్యతో పాటు విద్యార్థులను ఆటలలో, వివిధ రంగాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాలగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెరీడియన్ పాఠశాల వ్యవస్థాపకులు, డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్ దేవేందర్ రెడ్డి, రాజా వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం



నవతెలంగాణ-బెజ్జంకి

వేసవి కాలంలో ప్రయాణీకుల దాహార్తి తీర్చడానికి సత్యసాయి ట్రస్ట్ బాసటగా నిలుస్తోంది. ఆదివారం మండల కేంద్రంలోని సత్యసాయి విద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ప్రిన్సిపాల్ సంపత్ ప్రారంభించారు. ప్రయాణీకుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. విద్యాలయ సిబ్బంది వెన్నెల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.